


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 14, ఫిబ్రవరి 2024 పేజీలు: 04


# అధికారం ఉన్నా.. లేనట్టేనా..?

- చిన్నాన్నకు దూరం కాలేక.. ఎమ్మెల్యేకు దగ్గర కాక సతమతమవుతున్న నాయకులు కార్యకర్తలు
- గ్రామాల్లో పనుల్లోనూ సీనియర్లకు దక్కని ప్రాధాన్యత..

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)

**పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉండి** అధికారం కోసం తహతహలాడిన కాంగ్రెస్ నాయకులకు వనపర్తి నియోజకవర్గంలో మాత్రం అధికారం ఉన్నా లేనట్లుగానే మారింది. 40 ఏళ్లుగా వనపర్తిలో కాంగ్రెస్ కు కేరాఫ్ గా చిన్నారెడ్డి నిలవడంతో ఇటీవల కొన్ని నెలల క్రితం జరిగిన అనూహ్య పరిణామాలతో మేఘారెడ్డి తెరపైకి వచ్చి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఏళ్ల తరబడి చిన్నారెడ్డి వెంట ఉన్న క్యాడర్ చిన్నారెడ్డిని వదల్లేకపోతోంది. రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న చిన్నారెడ్డికి ఏదైనా ఒక పదవి దక్కితే తాము పైచేయి సాధించవచ్చని ఆశ పడుతూ వస్తున్నప్పటికీ అవకాశం మాత్రం కలిసి రావడం లేదు. దీంతో మెగా రెడ్డి వెంట ఉన్న కొత్త తరం నాయకులు కార్యకర్తలు చురుకైన పాత్ర వహిస్తూ అన్ని వ్యవహారాలను చక్కబెడుతూ అప్పుడప్పుడు పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నా కానీ అధికార పార్టీ మజాను ఎంజాయ్ చేస్తున్నారు. కాగా సీనియర్లు మాత్రం ఎమ్మెల్యేకు దూరంగా మిగతా 2లో..





# సేంద్రియ ఎరువులతో భూసారాన్ని కాపాడుకుందాం

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ విద్య

వనపర్తి ప్రతినిధి (నేటిఫోకస్ న్యూస్)-(జి.శ్రీనివాస్ జగత్‌పల్లి):

**సేంద్రీయ ఎరువులతో భూసారాన్ని** కాపాడుకోవచ్చని మోజర్ల ఉద్యాన కళాశాల ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి ని డాక్టర్ విద్య అన్నారు. జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెల్టూర్ గ్రామంలో నిర్వహించిన శిబిరంలో రైతులు జీవామృతం వర్మీ కంపోస్ట్ పంచగవ్య వంటివి ఎలా తయారు చేసుకోవచ్చునో మిగతా 2లో..

# ఎమ్మెల్యే లాస్యనంధిత ఆధ్వర్యంలో నల్లగొండకు బీఆర్ఎస్ శ్రేణులు

## తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి నీళ్లే ప్రధాన కారణం..

నేటి ఫోకస్ న్యూస్-సికింద్రాబాద్ కంటోన్మెంట్:

**కృష్ణాజిల్లాలో** పరిరక్షణ కోసం నల్లగొండ సభకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి, ఎమ్మెల్యే లాస్య నందిత లాస్యనందిత బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు,

మిగతా 2లో..








# అధికారం ఉన్నా లేనట్టేనా..?

(మొదటిపేజీ తరువాయి..)
ఉంటూ నేటికీ కలవకపోవడం కొందరు సీనియర్ నాయకులు తామే అసలైన కాంగ్రెస్ నాయకులమని భీష్మించుకు కూర్చోవడం ఇంకొందరు నాయకులు మేఘారెడ్డి తమని (సీనియర్లను) కలుపుకుపోవడం లేదని వాదనలకు పరిమితమవుతూ అధికార పార్టీలో ఉండి కూడా ప్రతిపక్ష నాయకుల కంటే అధ్వాన్నంగా మిన్నకుండి పోతున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్యే ఎన్నికలలో చిన్నారెడ్డికి అవకాశం వస్తుందని ఆశించినా భంగపాటు తప్పలేదు. ప్రస్తుతం రాజ్యసభ ఒకవేళ తప్పితే ఇక మిగిలింది లోక్ సభ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అది కూడా తప్పితే కేబినెట్ హోదా కలిగిన ఏదైనా ఒక నామినేట్ పోస్ట్ వస్తుందని చిన్నన్న క్యాడర్ కొండంత ఆశతో ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా నేటికీ చిన్నన్న క్యాడర్ అధికారం వచ్చినా రానట్టుగానే మసులుకుంటుం డడం రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది. ఇటీవల గ్రామాలలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనప్పటికీ సీనియర్లను విస్మరించి కొత్తతరం నాయకులు పెత్తనం చేస్తున్నారని వారు లోలోపల మదన పడుతున్నారు.ఇదిలా ఉండగా కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తను కలుపుకొని పోవడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మేఘారెడ్డి పలు వేదికలపై కుండబద్దలు కొడుతున్నా వ్యత్యాసాలు ఎప్పుడు అధిగమిస్తారో కాలమే నిర్ణయించనుంది.

# ఎమ్మెల్యే లాస్య నందిత ఆధ్వర్యంలో నల్లగొండకు బీఆర్ఎస్ శ్రేణులు

(మొదటిపేజీ తరువాయి..)
ఉద్యమకారులు, దివంగత ఎమ్మెల్యే సాయన్న అభిమానులు భారీగా నల్లగొండ సభకు బయలుదేరి వెళ్లారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదితతో పాటు సీనియర్ నాయకులు టీ.ఎన్ శ్రీనివాస్, పనస సంతోష్, కుమార్, తేజ్ పాల్, కేబీ శంకర్ రావు, దీనానాథ్ యాదవ్, మురళి యాదవ్ తదితరులు బయలుదేరారు. మరి అదే విధంగా తెలంగాణ భవన్ నుంచి ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు బి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బస్సుల్లో నల్గొండ సభకు, కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత కూడా బయలుదేరారు.

# సేంద్రియ ఎరువులతో భూసారాన్ని కాపాడుకుందాం

(మొదటిపేజీ తరువాయి..)
వివరించారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల కలిగే అనర్థాలు సేంద్రియ ఎరువులు సేంద్రియ వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. పంచగవ్య జీవామృతం వాడటం వల్ల భూసారం పెరిగి పంటలు బాగా పండుతాయని వీటివల్ల దిగుబడి కూడా అధికంగా వస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులతో కలిసి గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ బడి మానేసిన విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చేరేలా వారిని చైతన్యం చేశారు. అంగన్వాడి కేంద్రం దగ్గర చిన్నారులకు పీకావేసే కార్యక్రమంలో పాల్గొని పోషకాహార లోపం వల్ల పిల్లలకు కలిగే నష్టాలు వాటి నివారణ చర్యల గురించి వివరించారు. పశువులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తే అవి ఆరోగ్యవంతంగా ఉంటాయని రైతు సోదరులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యాన కళాశాల విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌గా మొహమ్మద్ అసదుల్లా బాధ్యతలు స్వీకరణ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస్ జగత్ పల్లి):
వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా మంగళవారం మొహమ్మద్ అసదుల్లా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరిగిన బదిలీల్లో భాగంగా గతంలో ఇక్కడ పనిచేసిన తిరుపతిరావు సెక్రటేరియట్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు పదవి బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ అసదుల్లకు ఏవో భాను ప్రకాష్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# కృష్ణాజిల్లాలను కాపాడుకుంటాం: ముద్దం

● ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో నల్లగొండకు బయలుదేరిన పార్టీ శ్రేణులు..

నేటి ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్, ఓల్డ్ బోయిన్ పల్లి:
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం నీళ్లు, నిధులు, నియామకాలే ప్రధాన కారణమని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. కృష్ణాజిల్లాలో పరిరక్షణ కోసం నల్లగొండ సభకు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ నుండి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ఉద్యమకారులు, నల్లగొండ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు 119వ డివిజన్ నుండి వంద లాదిగా పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు నల్గొండ సభకు వెళ్లున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొక్కల నర్సింగ్ రావు, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, ఏనుగుల తిరుపతి, బిసి సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, పోచయ్య, బాలరాజు, కుమార్, జెకె బాయ్, కృష్ణారెడ్డి, మోహన్, యాదగిరి, పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్య పాల్గొన్నారు.





# ముత్యాలమ్మ విగ్రహ ప్రాణప్రతిష్ట అలయ ప్రారంభం



● ముత్యాలమ్మ అలయములో శిఖర కలశస్థాపన అభిషేకపూజలు చేస్తున్న వేదపండితులతో జంపన్న ప్రతాప్.

నేటి ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:
బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని ముత్యాల మ్మ దేవాలయం పునఃనిర్మాణం జరిగింది. ఈ నేపథ్యంలో ఆలయ పునః ప్రారంభం, ముత్యాల మ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యాక్రమలు మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణం లో సికింద్రా బాద్ మహంకాళి ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ వేణుమాధవ శర్మ వేద పండితుల బృందం చేతులమీదుగా అలయ ఛైర్మెన్ జంపన్న ప్రతాప్, ఆలయ ప్రసిడెంట్ దుర్గయ్య ల అధ్వర్యంలో భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నిరవహిస్తున్నారు. రెండవ రోజు మంగళవారం ఆలయ ప్రాంగణంలో అలయ శిఖర కలశ స్థాపన, హెూమాలు, అమావారికి అభిషేకాలు, ద్వారా పూజ, మంగళహారతి అగ్ని ప్రతిష్ట కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యాక్రమాని తిలకించిందనికి బోయినపల్లి ప్రాంతానికి చెందిన భక్తులు పెద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను తిలకించి అభిషేక పూజలో పాల్గొన్నారు. నేడు అనగా బుధవారం ఆలయంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం, అమ్మవారికి బోనాల సమర్పణ, యంత్ర ప్రతిష్ఠ, బలిహారం, పూర్ణాహుతి, అలంకారన కార్యక్రమాలు నిరవహించడం జరుగుతున్నదని భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించలని, వేదపాదింతుడు వేణు మాధవ శర్మ తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిరవహిస్తుంట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ ముదిరాజ్, అజిత్, కంపెల్లి శ్రీకాంత్, బిజెపి శంకర్, దుర్గయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంకి ఘన స్వాగతం పలికిన ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:
మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శించడానికి ఎమ్మెల్యేలతో కలిసి వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# నల్గొండ మీటింగ్‌కు భారీగా తరలిన మిర్యాలగూడ బీఆర్ఎస్ శ్రేణులు



**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)–ఫిబ్రవరి 13:**

చలో నల్లగొండ బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి 65 లారీలు, 70 డీ.సీ.ఎం లు, 100 కార్లు, 20 ట్రాక్టర్లు, 700 బైక్లతో 10 వేల మందికి పైగా తరలి వెళ్ళిన బీ.ఆర్.ఎస్ శ్రేణులు కృష్ణానది జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ బీ.ఆర్.ఎస్ పార్టీ అధినేత, మాజి ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నల్లగొండ బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి భారీ బైక్ ర్యాలీగా బీ.ఆర్.ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. పట్టణంలోని యన్.యస్.పి క్యాంపు మైదానం నుంచి మొదలైన బైక్ ర్యాలీ బైక్ ర్యాలీ ను జెండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయకర్త పటాన్ చెరు బీ.ఆర్.ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు తిప్పన విజయసింహ రెడ్డి గారు, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నాభీమోజు నాగార్జున చారి, యువనేత నల్లమోతు సిద్దార్థ, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, పట్టిపాటి నవాబ్, కందగట్ల అశోక్, కుప్పాల సుబ్బారావ్, సాదినేని శ్రీనివాస్, ఘంట శ్రవణ్ రెడ్డి, సందేశీ అంజన్ రాజు, తిరుమలగిరి వజ్రం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి జడ్‌పిహెచ్‌ఎస్ అమ్మాపురం స్టాప్ ఆర్థిక చేయూత..

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 13:**

ఆదివారం రోజున ఈతకు వెళ్లి ఆరో తరగతి విద్యార్థి గంధం యాకూబ్ దుర్మరణం చెందిన విషయం విధితమే ఆ కుటుంబం యొక్క దీన పరిస్థితిని చూసి స్పందించినటువంటి పాఠశాల సిబ్బంది 13 వేల రూపాయలను వారి తల్లిదండ్రులు అయినటువంటి గంధ%శీ% స్వామి రూపలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ అమ్మపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి తుమ్మ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పిల్లలు క్రమశిక్షణ కలిగి ఉండి ఎలాంటి ఒక చెడు కార్యక్రమాల జోలికి వెళ్లకుండా ఉండి తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చకుండా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొలుపుల వీరన్న కుమారుడు సాఫ్ట్ వెర్ ఇంజనీర్ అయినటువంటి కొలుపుల వినయ్ తన తండ్రి ద్వారా విషయాని తెలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరన్న మంజుల,రాజా బేగం, సరిత, నాగమల్లయ్య,తస్లీమా కళ్యాణి,సంగీత,విజయ, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యా శాఖ అధికారిని కలసిన ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు నవీన్

**మాగి ముఖేష్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)–బోనకల్లు ఫిబ్రవరి 13:**

బోనకల్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందాపురం (ల )పాఠశాల నందు ఉపాధ్యాయ కొరత ఏర్పడిన నేపథ్యంలో విద్యార్థుల సమస్య లను పరిష్కరించాలి కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ కు ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు నవీన్ వినతి పత్రం అందజేశారు, అయన మాట్లాడుతూ ఉపాధ్యాయ కొరత ఏర్పడిన కారణం గా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు ను కోల్పోతున్నారని, నాలుగు గ్రామాల విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసి స్తున్న.. కనీసం వారికి సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు విద్య కు దూరమవుతున్నారని . అధికారులకు అనేక సార్లు వినతి పత్రం అందించిన ఫలితం లేకుండా పోతుందని పదవతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తలా కొంచం ధనాన్ని సేకరించి గ్రామాల్లో ట్యూషన్ టీచర్లను తాత్కాలికం గా ఏర్పాటు చేయడం జరిగింది దీని శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని,గత సంవత్సరం గ్రామ సర్పంచ్ మరియు పాలక వర్గం పాఠశాల ముందు నిరసన తెలియజేసిన స్పందన కరువైనదని, మార్చి నెలలో జరిగే పదవతరగతి పరీక్ష లను ఎలా ఎదుర్కోవాలో సవాలు గా మారింది అన్నారు. విన్నపానికి స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి తప్పకుండ కృషి చేస్థానానికి హామీ ఇచ్చారు.

### చలో నల్లగొండ బహిరంగ సభకు

## భారీగా పార్టీ శ్రేణులు

**జెండా ఊపి ప్రారంభించిన చొప్పకట్లపాలెం బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 13:**

తెలంగాణ నది జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మధిర నియోజకవర్గం బోనకల్ మండలం నుండి భారీ సంఖ్యలో బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళుతున్న బస్సును గ్రామ అధ్యక్షులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు కొనకంచి నాగరాజు,వడ్డే నరేష్, తన్నీరు పుల్లారావు, వడ్డే శంకరయ్య తన్నీరు కిషోర్, బాల్బోయిన కొండలరావు బాల్ బోయిన కోటేశ్వరరావు, బోయినపల్లి దినేష్, ఎస్కే నర్సరీ తెల్లబోయిన ఆదినారాయణ, గరిపాకుల చంద్రం కోటపర్తి రామారావు దారెల్లి రవి, మాగి సత్యం, దారెల్లి కిషోర్, మాగి ముఖేష్ దారెల్లి వెంకటేష్ పొడపాటి జాను, బాలు నాగయ్య, ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### చలో నల్లగొండ సభకు భారీగా తరలిన

## ఉప్పల్ బిఆర్ఎస్ శ్రేణులు

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్ :**

తెలంగాణ నది జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉప్పల్ భగాయత్ నుండి తరలి వెళుతున్న వాహనాలను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులురాగిడి లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు మరియు ఉద్యమకారులు ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

మాగి ముఖేష్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఎర్రుపాలెం ఫిబ్రవరి 13:

ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామంలో, బొడ్డపాటి రాజేష్ ,సౌజన్య, వివాహానికి హాజరై నవ వధూ వరులను ఆశీర్వదిస్తున్న, కాంగ్రెస్ పార్టీ ఎర్రుపాలెం మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్ ,ఈ కార్యక్రమంలో స్వర్ణ నాగేశ్వరరావు వెంకటాపురం తెలుగుదేశం గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కంటూ కృష్ణ, తదితరులు పాల్గొని, నవ వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



## శారీరక మానసిక ఎదుగుదలకు పోషకాహారం తీసుకోవాలి

- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని బేబీ రాణి
- కనిమెట్టలో రెండవ రోజు కొనసాగిన జాతీయ సేవా కార్యక్రమం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస్ జగత్ పల్లి):

శారీరక మానసిక ఎదుగుదలకు పోషకాహారం తీసుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని ప్రొఫెసర్ బేబీ రాణి అన్నారు. కొత్తకోట మండలం కనిమెట్టలో మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా శారీరక మానసిక ఎదుగుదలపై అవగాహన కల్పించారు. ప్రతినిత్యం ఆహారంలో ప్రోటీన్లు విటమిన్లు ఉండేలా చూడాలని అలాగే తాజా కూరగాయలు పండ్లు గుడ్లు, మాంసాహారం సమపాళ్లలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మోజర్ల ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య సిబ్బంది ఉద్యర కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటిఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస్ జగత్ పల్లి):

అనారోగ్యంతో పాటు ప్రమాదం బారిన పడి కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి మంగళవారం ఎల్ఓసిలు అందజేశారు. గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన సంజీవ్ కుమార్ కు 2 లక్షల 50 వేలు, ఖిల్లా గణపురం మండలం సల్కేలాపురం గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మకు ఒక లక్ష పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన గౌతంకు 60వేల విలువ గల ఎల్ఓసి లను బాధిత కుటుంబ సభ్యులకు అందజే శారు. ఆపత్కాలంలో ఆపద్బాంధవుడిగా ఎమ్మెల్యే మెగా రెడ్డి కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎల్ఓసిలు ఇప్పించి ఆదుకున్నాడని వారు హర్షం వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- దేశవ్యాప్త నమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మాట్లాడుతున్న సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెర్వు
- అఖిలపక్ష రాజకీయ,రైతు, వ్యవసాయ,కార్మిక సంఘాల నాయకులు





(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు ఫిబ్రవరి 13:

కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ చేయాలని అఖిల పక్ష రాజకీయ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని సిఐటియూ కార్యాలయంలో సిఐటీయూ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు అధ్యక్షతన అఖిల పక్ష రాజకీయ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష రాజకీయ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు చింతలచెర్వు కోటేశ్వరావు, గాలి దుర్గారావు, దొండపాటి నాగేశ్వరావు, యంగల ఆనందరావు, రావుట్ల సత్యనారాయణ, బంధం శ్రీనివాసరావు, బంధం నాగేశ్వరావులు మాట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల పాలనలో కార్మిక వర్గ హక్కులను కాలరాసేవిధంగా బహిరంగంగానే కార్మిక చట్టాలను మార్చేసి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చిన ఘనత నరేంద్రమోడికే దక్కుంతుందన్నారు. కార్మిక కనీస వేతనం రూ.25 ఇవ్వాలని ఉద్యమాలు, పోరాటాలు చేస్తుంటే, ఒక్క రోజుకు రూ.175 మోదీ చెప్పుతునే, మరో పక్క సంవత్సరంలో ఆదానీ, అంబానీలకు కేంద్రం ప్రభుత్వం రూ.24 వేల కోట్లను బ్యాంకు రుణాలను మాఫీ చేయడమే కాక కార్పోరేట్లను పనులను పెద్ద ఎత్తున్న తగ్గించిందన్నారు. ఎటువంటి సామాజిక భద్రత లేకుండా కార్మికులు పనిచేస్తున్నారని, ఫిక్సడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ను తెచ్చిన మోదీ ప్రభుత్వం యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, యాజమాన్యం వారికి వారే సెల్ఫ్ సర్టిపికెట్స్ ఇచ్చే కొత్త పద్దతిని పట్టుకువచ్చారాన్నారు. మహిళ కార్మికులకు టాయిలెట్ సౌకర్యం, మెటర్నిటీ సెలవు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అత్యంత దుర్భర పరిస్థితులలో పని ప్రాంతాలలో కార్మికులు పనిచేస్తున్నారని, ఇది వారి రోజు జీవనాన్ని ప్రభవితం చేస్తుందన్నారు. కార్మిక సమస్యలపై ఈ కాలంలో దేశమంతా పోరాటాలు, ఉద్యమాలు అటుడుగుతుంటే రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ తీసుకుని వాయించినట్లుగా మోడీ వైఖరి ఉందని విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో మోదీ విధానాల వల్ల వచ్చిన అసంతృప్తిని పోరాటాల వైపుకు రానివ్వకుండా మతాల పేరుతో పబ్బం గడుపుకుంటాన్నరన్నారు. అఖిల పక్షాల ఆధ్వర్యంలో జరిగే ఫిబ్రవరి 16 సమ్మెను స్వచ్చంధంగా ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోళ్ల ప్రసాదరావు, మండేపూడి గోర్కి, గవీదు సైదులు, బూర్గుల అప్పారావు, ఉదారపు నాగేశ్వరావు, గారపాటి వెంకటేశ్వర రావు, భద్రునాయక్, ఆకెన పవన్తోదితరులు పాల్గొన్నారు.

## భాగం సేవ ఫౌండేషన్ విద్యార్థులకు చేయూత

- భాగం రాకేష్‌ను గ్రామస్తులు, పాఠశాల యాజమాన్యం అభినందనలు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు ఫిబ్రవరి 13:

భాగం సేవ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తుంది. దీనిలో భాగంగా సేవ ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ మండల పరిధిలోని చిన్న మండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం సేవ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ తరపున సహాయం చేస్తామన్నారు. భాగం సేవ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నిర్వాహకులు భాగం రాకేష్ ను గ్రామస్తులు పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు బాగం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ధర్మరాజు ఖాన్ సైదులు గ్రామ పెద్దలు పరచగాని వెంకట రాములు , రమేష్ ఆత్మకూరు రవికుమార్, పూర్వ విద్యార్థుల రాంబాబు సతీష్ జానీ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ఉద్యమం.. నిరుద్యోగుల ఉసురు తీసేందుకే.?

- పదేళ్ల పాటు గుడ్డి గుర్రాలకు పళ్ళు తోమారా?
- ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్..



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస్ జగత్ పల్లి)

ఉద్యమం ముసుగులో నిరుద్యోగుల ఉసురు తీసేందుకు కేసిఆర్ మళ్ళీ బయటికి వచ్చాడని ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్ విమర్శించారు. తెలంగాణ కోసం యువతను రెచ్చగొట్టి 1500 మంది ఆత్మ బలిదానాలకు గురిచేసి వారి కుటుంబం రాజకీయ పదవులు అనుభవించి నిరుద్యోగులు, అమరుల ఆత్మఘోషలతో వారి పాపం పండి అధికారం కోల్పోయారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి కుటుంబ సభ్యులందరికీ రాజకీయ ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ నిరుద్యోగ యువతను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆంధ్రకు వెళ్లి రాయలసీమను రత్నాల సీమ గా మారుస్తానని బేసండ్లు లేవు.. బేశజాలు లేవు నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చని పోతిరెడ్డిపాడు ద్వారా అలాగే సంగమేశ్వర ద్వారా పదింతల నీటిని జగన్ తరలించుకుపోయేందుకు సహకరించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నీటి కేటాయింపులలో పదేళ్లపాటు గుడ్డి గుర్రాలకు పళ్ళు తోమినట్లు ఈరోజు నీటి కేటాయింపుల వ్యవహారాన్ని బయటకి తీసి కుటిల రాజకీయం చేస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణకు నీటి కేటాయింపులు తగ్గించి పదింతలు తరలించకపోయిన జగన్ తో అంట కాగుతు నల్లగొండలో భారీ బహిరంగ సభ పేరిట యువతను తప్పుదారి పట్టించే కుట్రలకు తెర తీశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులను రెచ్చగొడుతూ ఉద్యమ బాట పట్టడం చూస్తుంటే నిరుద్యోగుల సమస్యను ఆతు ఉంచితే కెసిఆర్ కుటుంబానికి రాజకీయ పదవులు పోయి నిరుద్యోగులుగా మారిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు 25 వేల పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని ఆయన తెలిపారు. కెసిఆర్ మాయ మాటలకు నిరుద్యోగ యువత రెచ్చిపోకుండా సహనంతో ఉండాలని సూచించారు.